# అభివృద్ధి ఘనత బీఆర్ఎస్‌దే

- గ్రామ స్వరాజ్యం కేసీఆర్‌తోనే సాధ్యమైంది
- కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 27: అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌దేనని.. గ్రామ స్వరాజ్యం కేసీఆర్‌తోనే సాధ్యమైందని.. సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని.. రైతుల కష్టాలు తీర్చేందుకే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తెలిపారు. శంషాబాద్ మండలంలోని పెద్దషాపూర్ ఎస్వీరెడ్డి గార్డెన్‌లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కే.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ హాజరై మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 2009లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు గ్రామాల్లో ఎక్కడ చూసినా మురికి కుప్పలు దర్శనమిచ్చేవి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా అభివృద్ధిలో దుసుకుపోతున్నట్లు చెప్పారు. దళిత బంధు పథకలో నియోజకవర్గానికి 100 యూనిట్లు వస్తే శంషాబాద్ మండలానికి కేటాయించి దళితులకు అందించిన్నట్లు తెలిపారు. ఎన్నికలు వస్తుండటంతో కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఇండ్లముందుకు వచ్చి ఓట్లు వేయాలని తప్పుడు ప్రచారం చేస్తుంటారు. వారికి తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయడం కోసం తనను మరో సారి ఆశీర్వాదించి గెలిపించాలని ప్రజలను కోరారు. సమావేశంలో రాష్ట్ర నాయకుడు గణేశ్ గుప్తా, ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, జడ్పీటీసీ తన్వి రాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, వైస్ చైర్మన్ గోపాల్‌యాదవ్, నార్సింగి మార్కెట్‌కమిటీ చైర్మన్ వెంకటేశ్ గౌడ్, వైస్ ఎంపీపీ నీలంనాయక్, మండల ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు, జిల్లా నాయకుడు నీరటి రాజుముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్లు సతీశ్, దవాణాకర్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దండుఇస్తారి, సర్పంచ్‌లు రమేశ్‌యాదవ్, సతీశ్‌యాదవ్, రాజ్‌కుమార్, రాంగోపాల్, మాధవి యాదగిరిరెడ్డి, యూత్ అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, రైతు బంధు అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు రవీందర్‌నాయక్, ఎస్టీసెల్ అధ్యక్షుడు లాల్‌సింగ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





ఎంపీ రంజీత్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను సన్మానిస్తున్న సర్పంచ్ దండుఇస్తారి, తదితరులు.. హాజరైన పార్టీ నాయకులు, ప్రజలు

## ప్రకాశ్‌గౌడ్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మణికొండ, అక్టోబర్ 27: రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగురవేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ శక్తివంచనలేకుండా పనిచేయాలని బీఆర్ఎస్ పార్టీ నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షుడు ఆర్.నరసింహ సూచించారు. నార్సింగిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముఖ్యకార్యకర్తల సమావేశంలో పార్టీ అధ్యక్షుడు నరసింహ, మాజీ ఎంపీపీ మల్లేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్ నాయకులకు దిశా నిర్ధేశం చేశారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకాశ్‌గౌడ్‌ను అఖండ మెజార్టీతో గెలిపించుకునేందుకు నాయకులు, కార్యకర్తలంతా సమష్టిగా పనిచేయాలని సూచించారు. బీఆర్ఎస్ సర్కారు ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, లబ్ధిదారులను కలిసి భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను తెలుపాలన్నారు. ప్రజాసంక్షేమమే ప్రధాన లక్ష్యంగా నిరంతరం ప్రజల్లో ఉండే నేతగా మంచి గుర్తింపు ఉన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు మరోసారి ఓటువేసి గెలిపించుకుంటే భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలను పొందే వీలు ఉంటుందని ఓటర్లకు తెలుపాలని సూచించారు. గ్రామగ్రామాన ప్రతి బూత్‌లో బీఆర్ఎస్ పార్టీకే మెజార్టీ వచ్చేలా నాయకులు పటిష్టంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు పత్తి ప్రవీణ్‌కుమార్, మాజీ సర్పంచ్ నాగేశ్‌యాదవ్, వ్యవసాయ కమిటీ డైరెక్టర్లు ముస్తాక్, రాజ్‌కుమార్, మహిళా అధ్యక్షురాలు ప్రియదర్శిని, కో-ఆప్షన్ సభ్యుడు మహమూద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షుడు ఆర్.నరసింహ



హనుమాన్ జెండా ఊపి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి చిత్రంలో ఆయన సతీమణి కమలా సుధీర్‌రెడ్డి. - మన్సూరాబాద్, అక్టోబర్ 27



బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఘన విజయం సాధించాలని కోరుతూ ఎల్బీనగర్ నుంచి యాదాద్రి వరకు పాదయాత్ర చేసే ముందు ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం నాయకుడు ఓరుగంటి వెంకటేశ్ గౌడ్, చంద్రశేఖర్, బాలకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, నరేశ్, వెంకటేశ్వర్లు. - ఎల్బీనగర్, అక్టోబర్ 27

## విద్యుదాఘాతంతో కార్మికుడు మృతి

శంషాబాద రూరల్, అక్టోబర్ 27: విద్యుదాఘాతంతో కార్మికుడు మృతి చెందిన ఘటన శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శ్రీధర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు కార్మికులు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్‌లో నివసిస్తూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అయితే నర్కూడ గ్రామంలో భవన నిర్మాణంలో భాగంగా పెయింట్ వేయడాని వెళ్లిన యోగేందర్‌కుమార్ మరో ఇద్దరు కూలీలు పెయింట్ చేస్తుండగా యోగేందర్‌కుమార్(44) విద్యుదాఘాతంతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం


కందుకూరు,అక్టోబర్ 27: గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కందుకూరు గ్రామానికి చెందిన ఎడ్ల అంజయ్య(42) ఈనెల 25న రాత్రి సమయంలో గ్రామ సమీపంలోని చెరువులోకి చేపల వేటకు వెళ్లి గల్లంతయ్యాడు. ఉదయం వరకు అంజయ్య ఇంటికి రాకపోడంతతో కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా బావి గడ్డపై అతడి బట్టలు కనిపించాయి. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, అధికారులు గజ ఈతగాళ్లను రప్పించి వెతికినా ఫలితం లేకపోవడంతో అధికారులు మోటర్లు తెప్పించి నీటిని బయటకుతీసి మృతదేహాన్ని బయటకు తీశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## జోరందుకున్న బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం




బడంగ్‌పేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ తదితరులు

బడంగ్‌పేట, అక్టోబర్ 27: మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్‌పేట, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు తుక్కుగూడ, జల్‌పల్లి మున్సిపాలిటీలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలింపించాలని శుక్రవారం ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన మ్యానిఫెస్టోను ప్రతి గడపకూ చేరవేస్తున్నారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధిని కరపత్రాల రూపంలో పంచుతూ వివరిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకూ చేరిన జాబితాను చూపిస్తూ ప్రచారం చేస్తున్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న మంత్రికి మరో సారి అవకాశం కల్పించాలన్నారు. ప్రజా సంక్షేమనికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కులం మతం పేరుతో మాయ మాటలు చెప్పే పార్టీల మాటలు నమ్మవద్దు అన్నారు. అభివృద్ధికి ఓటు వేయాలన్నారు. అన్ని డివిజన్లలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఓటర్లకు కారు గుర్తు చూపిస్తూ సబితా ఇంద్రారెడ్డికి ఓట్లు వేయాలని చెబుతున్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు దూసుకుపోతున్నారు.



అల్మాస్‌గూడలో ప్రచారం కేస్తున్న కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, ముత్యాల లలిత కృష్ణ తదితరులు



జిల్లెలగూడలో మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని గడప గడపకూ వెళ్లి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు అర్కల కామేశ్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప తదితరులు



మంగళహారతులతో ఎమ్మెల్యే దేవిరెడ్డికి స్వాగతం పలుకుతున్న విద్యార్థులు. - మన్సూరాబాద్